నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
బుధవారం
27 ఆగస్టు 2025

## మట్టి గణపతిని తయారుచేసిన లహరి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



**రాయపర్తి ఆగస్టు 26 ( నవభూమి)** : రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ లో కరస్పాండెంట్ తంగెళ్ల రవిచంద్ర అధ్యక్షతన మరియు తంగేళ్ళ ఉమాదేవి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమును ఉద్దేశించి శ్ర తంగేళ్ళ రవిచంద్ర మాట్లాడుతూ ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేటట్లుగా మట్టి వినాయకులను తయారుచేసి పూజించాలని, సహజసిద్ధమైన రంగులనే వాడాలని, నీరు కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి కి ఉండాలని,కృత్రిమ రంగుల వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా విషపూరితమైన రసాయనిక పదార్థాలు కలిసి చెరువులోని సకల జీవరాసులు మరియు పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందని సూచించారు. తదుపరి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకులను పరిశీలించి వారిని అనగా నవ్య శ్రీ సాత్విక్, వర్షిత, రిత్విక్, సాద్విన్, రిషిత, సుశాంత్, త్రిపురేశ్వరీ,సిద్ధార్థ్ ,నిత్యశ్రీ ,రిషి, తేజశ్రీ ,దేవాంష్,దీక్షిత, తనుశ్రీ, రిషిక, వేదశ్రీ ,సహస్ర ,స్నితిక, మేఘన, సోనియా, రియానిక, నిత్యశ్రీ, రస్మిత, రిత్విక్, మొదలైన వారిని అభినందించి వారికి బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల పాఠశాల కరస్పాండెంట్ టీ రవిచంద్ర , ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి తంగేళ్ల ఉమారాణి , ఉపాధ్యాయులు సబిత ,భాగ్యలక్ష్మి, జ్యోతి, శృతి, స్వాతి, అన్నపూర్ణ, స్రవంతి, స్వర్ణలత, రవళి ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ దిన్నె ఊర చెరువులో చేపల దొంగల బారి నుండి కాపాడండి



**నేరేడుచర్ల ఆగస్టు26 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె సొసైటీ సభ్యులం గత నలబై ఏండ్ల నుండి కాంటాక్ట్ ల చెరలో బలైనామని ఈ సంవత్సరం సభ్యులమే చేప పిల్లలను పోసి పెంచుతున్నామని ఇట్టి చేపలను దొంగలు విపరీతంగా దొంగిలించి నష్ట పెట్టుతున్నారని పేద మత్స్య కారులమైన మా పట్ల సంబంధిత శాఖాధికారులు తగు రక్షణ నిమిత్తం ప్రభుత్వానికి తెలియజేయాలని సొసైటీ సభ్యులు విన్నవించారు. ఈసమావేశంలో ఇంజమూరి వెంకటయ్య సిరికొండ మట్టయ్య సిరికొండ నాగయ్య యామగాని లచ్చయ్య సిద్ధపంగు సోమయ్య రాచూరి సురేష్ యామగాని రాంబాబు వలదాసు వేణు వలదాసు రాంబాబు కుక్కడపు ఉసేన్ చిలకరాజు జాన్ యామగాని వెంకట రమణ యడవెల్లి శ్రీను యడవెల్లి చంద్రయ్య సిరికొండ మధు కొత్త నాగయ్య యామగాని సతీష్ ఇంజమూరి శ్రవణ్ వగ్గు సైదులు సిరికొండ భిక్షం సిరికొండ నాగేశ్వరరావు యామగాని నరేష్ యామగాని సతీష్ తదితరులు హాజరయ్యారు.

## పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమల తయారీ విధానంపై అవగాహన




**నేరేడుచర్ల ఆగస్టు26 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం (కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్) సూర్యాపేట ఆధ్వర్యంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల యూత్ %ఛ% ఎకో క్లబ్ విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణహితమైన మట్టి గణపతి ప్రతిమల తయారీ విధానం పై అవగాహన కల్పిస్తూ క్లబ్ విద్యార్థిని విద్యార్థులతో మట్టి గణపతిప్రతిమ తయారు చేయించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు సిజిఆర్ బృందం మామిడి శంకర్, కత్తి కోటయ్య ఎర్త్ లీడర్స్ విద్యార్థులు గైడ్ టీచర్ పిడి ఎం యాదగిరి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పసునూరు వాసి మందడి వెంకటేశ్‌రెడ్డికి ఏఎన్‌యూ డాక్టరేట్

**సూర్యాపేట–నవభూమి::** నాగారం మండలం పసునూరు గ్రామానికి చెందిన మందడి వెంకటేశ్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశోధన ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2021లో వెంకటేశ్‌రెడ్డి అర్థశాస్త్రంలో రాష్ట్రస్థాయి 7వ ర్యాంక్ సాధించాడు. స్థానికేతరుల కోటా (ఓపెన్ మెరిట్) లో ప్రవేశం పొందాడు. ఆచార్య మధుబాబు పర్యవేక్షణలో గుంటూరు జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులపై ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రభావం అనే అంశంపై పీహెచ్‌డీ థీసిస్ సమర్పించి వైవా పూర్తి చేశాడు. ఉప కులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు ఆదేశాల మేరకు వెంకటేశ్‌రెడ్డికి సోమవారం డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ పి.సుధాకర్ వెల్లడించారు.

## బాపట్ల నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల – నవభూమి :** విఘ్నాలను తొలగించి జ్ఞానం ప్రసాదించే దేవుడు విఘ్నేశ్వరుడు. సాధ్యమైనంత వరకూ భక్తులంతా మట్టి గణపతి ప్రతిమలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరుకుంటూ బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఈ వినాయక చవితి ప్రజల జీవితాల్లో మరిన్ని సుఖ సంతోషాలు తీసుకురావాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఆ మహాగణపతి ఆశీర్వాదంతో గత ఏడాది నుంచి బాపట్ల నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగామని, రాబోవు రోజుల్లో కూడా పలు అభివృద్ధి పనులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు చేసుకోబోతున్నామని, అన్ని పనులకు కూడా ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆ గణపతి చూడాలని కోరుకుంటున్నాను అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.మండపాల వద్ద జాగ్రత్త...పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనే పండుగ వినాయక చవితి అని, ప్రజలంతా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు, తమ ఆరోగ్యం, భద్రత పట్ల శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కోరారు. ఈ సందర్భంగా బాపట్ల శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు భక్తుల ఇబ్బందులను గమనించి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గుర్తు చేశారు. ఇందుకు చొరవతీసుకున్న ప్రియతమ యువనేత, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి , ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకుడు కి , విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలిపారు.ఈ అవకాశాన్ని వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతలు ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారి సూచనలు పాటించాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు.

### ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో

## ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



**రామగిరి, ఆగస్టు 26 (నవభూమి న్యూస్):** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ క్వార్టర్స్ లో ఉన్న అంతర్గ రోడ్లు మరమ్మతులు చేసి, బి.టి కోటింగ్ వేయించడం, జి.యం కార్యాలయం నందు కార్యక్రమాలు నిర్వహించడం కొరకు షెడ్ నిర్మించడం, సిహెచ్పి చెక్ పోస్ట్ దగ్గరి నుండి సైట్ ఆఫీస్ కు వెళ్ళే దారిలో ఉన్న రోడ్ ను సైడ్ మట్టితో వెడల్పు చేయడం, వి.టి.సి ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులకు వచ్చేవారికి మరుగుదొడ్లు, మోటర్ సైకిల్ షెడ్ ను నిర్మించడం, సెంటినరీ కాలనీ, 8వ కాలనీల నుండి అడ్రియాల లాంగ్ వాల్ గని కి వెళ్ళే రోడ్ కు ఇరుప్రక్కల రోడ్ పైకి వచ్చిన చెట్లను తొలగించడం, ఓసి పి-1 లోని ఎస్ అండ్ డి సెక్షన్ కు అంబులెన్స్ రావడానికి మార్గాన్ని ఏర్పాటు చేయడం, డిస్పెన్సరీ పైకప్పు మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశంలో రేకులు వేయడం, ఫిజియోథెరపీ కొరకు రూమ్ ను ఏర్పాటు చేయడం, ఉద్యోగులకు ఏకరూప దుస్తుల పంపిణీ చేసిన నెలలో కుట్టు కూలీ డబ్బులను చెల్లించడం, ఓసిపి-2 షెడ్ వెనుక, ప్రహరి గోడ మధ్యలో పెరిగినటువంటి పిచ్చి మొక్కలను, చెత్త శుభ్రం చేయడం, సెంటినరీ కాలనీ %జ%2 క్వార్టర్స్ నుండి వచ్చే వర్షపు నీరు, డ్రైనేజీ నీరు పోవడానికి ఐఎన్టీయుసి ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం ముందు నుండి వెళ్లే కాలువలో కలిపే విధంగా డ్రైనేజీని ఏర్పాటు చేయడం, లాంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, సాయికృష్ణ, బెల్లం శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, కె.జనార్ధన్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీవిశ్వేశ్వరరావు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, షబీరుద్దీన్, నాగేశ్వరరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అభివృద్ధి,

## విస్తరణ పనులు:ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సిరిసిల్ల ఆగస్టు 26 నవభూమి బ్యూరో:** ఆగమ శాస్త్ర ఆధారంగా ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ ఆలయ ప్రాంగణం ఓపెన్ స్లాబ్ హాల్ నందు రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ ను వివరిస్తూ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, లతో కలిసి పాల్గొన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్కిటెక్చర్ (వాస్తు శిల్పి) సూర్య నారాయణ మూర్తి వివరించారు.ఈ సందర్భంగా లిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,లి ఆలయ అభివృద్ధి ప్రణాళికను భక్తులకు, ప్రముఖులకు పారదర్శకంగా తెలియజేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో పెరిగే భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి ప్రణాళికలను డీ.జీ.పీ.ఎస్, డ్రోన్ సర్వే ఆధారంగా తయారు చేశామని తెలిపారు. మహా శివరాత్రి, సమ్మక్క సారలమ్మ జాతర వంటి సమయాల్లో పార్కింగ్ సమస్య ఉత్పన్నం కాకుండా జగిత్యాల రోడ్డు వైపు 20 ఎకరాలు ముందుగానే గుర్తించి పెట్టామని అన్నారు.చారిత్రాత్మక ప్రాధాన్యత, పౌరాణిక ప్రాధాన్యత ఉన్న ఉప ఆలయాలు యధావిధిగా కొనసాగుతాయని, ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను ఆగమ శాస్త్రం ప్రకారం చేపట్టడం జరుగుతుందని, శృంగేరి పీఠం అనుమతి తో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పక్కా ప్రణాళిక తయారు చేశామని అన్నారు.రాజన్న ఆలయం ముందు రావి చెట్టు, నాగిరెడ్డి మండపం, దక్షిణామూర్తి, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, రాజ గోపురం యధావిధిగా కొనసాగుతూ చుట్టు మహా మండప నిర్మాణం ఉంటుందని, కోటిలింగాల మండపం పూర్తి స్థాయిలో పునర్నిర్మిస్తామని, అక్కడ వీరభద్రుడు యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు.ఆలయ విస్తరణ 4.6 ఎకరాలలో ఉంటుందని, మాస్టర్ ప్లాన్ డెవలప్మెంట్ ఏరియా 33 ఎకరాల వరకు ఉంటుందని అన్నారు. ఆలయ విస్తరణలో షాపులు కోల్పోయే వారికి భవిష్యత్తులో కేటాయించేందుకు హరిహర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇటీవల ఆలయ రోడ్డు విస్తరణ పనులు మొదలయ్యాయని అన్నారు.వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి 110 కోట్ల కు టెండర్లు పిలిచామని , వీటిలో ఆలయ విస్తరణకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడత కింద 76 కోట్లు, అన్నదాన సత్రం నిర్మాణానికి 35 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలో రొండవ విడత కింద 285 కోట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కైంకర్య సేవలు, ఏకాంత, ఇతర సేవలు యధావిధిగా నిరంతరాయంగా కొనసాగుతాయని , మహా మండపం నిర్మాణం పూర్తి చేసిన తర్వాత కుంభాభిషకం చేసి త్వరగా స్వామి దర్శనం భక్తులకు కలిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు జరిగే సమయంలో వేములవాడ క్షేత్రంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనం ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఆలయ విస్తరణలో భాగంగా 30 మంది మీడియా మిత్రులు కూర్చునే విధంగా మీడియా పాయింట్, 6 పడకల ఆసుపత్రి ఉండేలా చూడాలని ప్రభుత్వ విప్ వాస్తు శిల్పి కు సూచించారు. ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ,లి ఆలయ పునర్నిర్మాణం ప్రణాళికను తెలియజేస్తూ, ప్రజలకు ఉన్న సందేహాలు అపోహలను తొలగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి ప్రణాళిక తయారు చేశామని అన్నారు. వేములవాడ ఆలయ నిర్మాణాలు వాస్తు ప్రకారం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఆలయ రొడ్డు విస్తరణ భూ సేకరణ పూర్తి చేశామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం మరో 36 గుంటల సేకరణకు చర్యలు చేపడతామని అన్నారు.సమావేశానంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, దేవదాయ శాఖ సలహాదారు గోవింద్ హరి, ఆలయ ఇన్చార్జి ఈ.ఓ.రాధాబాయి, వివిధ పార్టీల నాయకులు పుర ప్రముఖులు ప్రజలు పురోహితులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యూరియా కొరతపై రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం



**కల్వకుర్తి,ఆగస్టు 26,నవభూమిన్యూస్:–** కల్వకుర్తి పట్టణంలోని స్థానిక తెలంగాణ జాగృతి కార్యాలం ముందు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసిన పూర్తిస్థాయిలో యూరియా నిలువలు లేకపోవడంతో రైతులు తీవ్రస్థాయిలో ఇక్కట్లను ఎదుర్కొంటుంటే,తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు చోద్యం చూస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైన నెట్టే ప్రయత్నం చేస్తూ రాష్ట్రంలోని రైతాంగాన్ని మరియు రైతులని మోసం చేస్తూ రైతు వ్యతిరేక విధానాలు నడుపుతున్నటువంటి రేవంత్ సర్కార్ ఇక నైనా రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చాలని గణేష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికిఎరువుల కొరత పైన ముందు చూపు లేకపోవడం వ్యవసాయ రంగంపై అవగాహన లేకపోవడం వలనే నేడు రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడి రోడ్లపైకి రైతన్నలు వచ్చి నిరసనలు తెలుపుతున్న కాంగ్రెస్ తరపున చోద్యం చూస్తుంది.తెలంగాణ రాష్ట్రంలోనాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 10 సంవత్సరాలలో ఏనాడు రైతులకు యూరియా కొలతలు లేకుండా పూర్తి ప్రణాళికతో రైతులకు సకాలంలో అందించిన బి పార్టీ, కేసిఆర్ ప్రభుత్వం.గత ప్రభుత్వంలో రైతులకు నిరంతర 24 గంటల విద్యుత్ అందించి,రైతులకు పంట వేసుకునే సమయానికి రైతుబంధు డబ్బులు వేసేవారు,నాడు కెసిఆర్ ప్రభుత్వంలో పంటకు పంటకు ముందు రైతుబంధు డబ్బులు వస్తే,నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు డబ్బులు వేస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు చనిపోయిన రైతులకు రైతు బీమా 5 లక్షల రైతు మరణించిన వారం రోజుల్లో చెక్కులు వచ్చేవని,కేసీఆర్ఎప్పటికప్పుడు వ్యవసాయ రంగం పైన సదస్సులు నిర్వహించి పల్లె పల్లెకు రైతు వేదికలను నిర్మించి, వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి,వ్యవసాయ రంగాన్ని రైతులకు అండగా నిలిస్తే.నేటి కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం మాత్రం రైతన్న నడ్డి విరిగే విధంగా ఎప్పుడొస్తుందో కరెంటు ఎప్పుడు పోతుందో తెలియక ఎమర్జెన్సీ కాలాన్ని తలపిస్తుంది.రాష్ట్రంలో రైతులకు సమయానికి రైతుబంధు డబ్బులు పడక రైతు పెట్టుబడికి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చి వ్యవసాయ రంగంపై ప్రభుత్వం యెక్క చిత్తశుద్ధిని చాటాలని ధారమోని గణేష్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిస్తే వడ్లకు క్వింటాలకు 500 రూపాయల చొప్పున అదనంగా ఇస్తామని చెప్పి,రాష్ట్రంలోని రైతులు వడ్లను అమ్మి రెండు నెలలు పైబడిన నేటికీ రైతులకు బోనస్ డబ్బులు ఒక్క రూపాయి కూడా రాకపోవడం దీనిపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించకపోవడం సిగ్గుచేటు.వెంటనే వడ్లకు బోనస్ డబ్బులను విడుదల చేయాలనీ తెలంగాణ జాగృతి తరపున గణేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజయ్య , పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,తెలంగాణ జాగృతి నాయకులు పెరుమాళ్ళ కృష్ణ,ఆంజనేయులు,నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





**నేరేడుచర్ల ఆగస్టు26 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3వ మహాసభ యారవ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యల్క సోమయ్య గౌడ్,సంఘం గౌరవ అధ్యక్షులు పారేపల్లి శేఖర్ రావు లు మాట్లాడుతూ... ప్రభుత్వం కార్మికుల సంక్షేమ పథకాలు మరిచి కార్మికులను మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. కార్మికుల సొమ్ము కార్మికులకే ఖర్చు చేయకుండా,వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదోవ పట్టిస్తుందన్నారని.కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే పరిష్కరించుకోవడానికి కార్మికులంతా ఒకే తాటిపై ఉండాలన్నాని పోరాటానికి సిద్ధంగా ఉండాలనే లక్ష్యంతో జరుగుతున్న మండల మరియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు యారవ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, కోశాధికారి గుంజా రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్,సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి,గౌరవ సలహాదారులు షేక్ చిన్న ఖాజావలి,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టుల విధులు బహిష్కరించిన న్యాయవాదులు





**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 26:–** కూకట్ పల్లి బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై దాడిని నిరసిస్తూ బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టుల విధులను మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. దాడిని ఖండిస్తూ న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ. భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు సుండీ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సిహెచ్. పద్మయ్య, కోశాధికారి సాయికుమార్ యాదవ్, సభ్యులు జిల్లేపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రావులు పాల్గొన్నారు.

## యూరియా పక్కదారి పట్టిస్తున్నారు

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 26:–**తెలంగాణ రాష్ట్రనికి కేటాయించిన యూరియా పక్కదారి పట్టించి కొరత సృష్టించారని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక మార్క్ ఫెడ్ తదితర గోదాములు సందర్శించి, రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారులతో చర్చించిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్రం సరిపోను యూరియా కేటాయించిందని ఆయన అన్నారు. యూరియాపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు, బంటు సైదులు, పట్టణ అధ్యక్షుడు టి. హన్మంతరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లమల సీతరాంరెడ్డి, సత్యనారాయణలున్నారు.



# కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎకో క్లబ్ కార్యక్రమంలో మట్టి గణపతుల తయారీ



**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 26, నవభూమి ప్రతినిధి:** కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి గణేశుల తయారీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మకతతో మట్టి గణపతులను స్వయంగా తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గిరిజ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభమయ్యే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టి గణపతిని పూజించాలనే అవగాహనను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సహజంగా లభించే మట్టితో తయారైన విగ్రహాలను పూజించి తిరిగి ప్రకృతిలోనే నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆధ్యాత్మిక శుభఫలితాలు పొందవచ్చని, మట్టి గణపతులకు సహజ రంగులు ఉపయోగించడం వలన గాలి, నీరు, నేల కాలుష్యం నివారించవచ్చని, భవిష్యత్తు తరాల ఆరోగ్యానికి ఇది ఎంతో మేలు చేస్తుందని వివరించారు. కాగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) విగ్రహాలు, వాటిపై వాడే కృత్రిమ రంగులు వలన నీటి కాలుష్యం, గాలి కాలుష్యం, నేల కాలుష్యం జరుగుతుందని, పీఓపీ లోని క్రోమియం, మెగ్నీషియం, నైట్రేట్‌లు, సల్ఫేట్‌లు, క్లోరైడ్ వంటి విషపదార్థాలు చెరువుల్లోకి చేరి చేపలు, పశువులు, పంటలకు హాని కలిగిస్తున్నాయని చెప్పారు. దీని వల్ల చివరకు మానవ ఆరోగ్యంపై కూడా ప్రమాదకర ప్రభావాలు పడుతున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పలయ్య, సోహన్ బీ, శ్రీధర్, శ్రీనివాసరావు, తిరుపతి, శిభారాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## శ్రీ బ్రహ్మసూత్ర మారకత శివాలయంలో టీవీ ఆర్టిస్ట్ అయ్యప్ప రంజిత్ ప్రత్యేక పూజలు

**శంకర్పల్లి నవభూమి ఆగస్టు 25** శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మ సూత్ర శివాలయంలో సోమవారం టీవీ ఆర్టిస్ట్ అయ్యప్ప రంజిత్ ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు చైర్మన్ గోపాల్ రెడ్డి ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు

## న్యాయవాదిపై దాడికి నిరసనగా కోర్టుల విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 26:-** కూకట్ పల్లి బార్ అసోసియేషన్ బాధ్యులు, న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై దాడిని నిరసిస్తూ బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టుల విధులను మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. దాడిని ఖండిస్తూ న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ. భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు సుండీ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సిహెచ్. పద్మయ్య, కోశాధికారి సాయికుమార్ యాదవ్, సభ్యులు జిల్లేపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రావులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

**గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



**రామగిరి, ఆగస్టు 26 (నవభూమి న్యూస్):** విద్యార్థులపై తప్పకుండా తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ సూచించారు. పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం, బేగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఏసిపి రీడింగ్ చైర్స్ రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతమైన ఉపాధ్యాయులు ఉంటారని మరోవైపు తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ తో పాటుగా ఫేస్ బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ షేర్ చాట్ తదితర సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లకు దూరంగా ఉండాలని అంతేకాకుండా ఏపీకే ఫైల్స్ లింక్స్ ఓటిపిల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గర్వించదగిన వారందరూ అతి సామాన్యమైన కుటుంబం నుండి కష్టపడి చదువుకున్న వారేనని ఏసిపి మడత రమేష్ గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామ్ కిషన్ ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ: బోనమెత్తిన ఆడపడుచులు





**వీపనగండ్ల ఆగస్టు 26 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో ఘనంగా మంగళవారం నాడు బోనాల పండుగ జాతర రంగ వైభవంగా జరిగింది. ఎన్నో ఏళ్ల సంవత్సరాల నుండి ఆచార సాంప్రదాయాల ప్రకారం బోనాల పండుగ పూజలు నిర్వహిస్తే వర్షాలు కురుస్తాయని దీనివలన రైతులకు పంటలు బాగా పండుతాయని ఒక సాంప్రదాయం అందుకే ప్రతి సంవత్సరం రైతు కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని శివసత్తులతో కాలనీవాసులతో భారీగా బయలుదేరారు. అలాగే ఆయా కాలనీ మహిళలు అక్కాచెల్లెళ్లతో వదినే మరదళ్లతో, అత్త కోడన్లతో అమ్మవారి ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు యువతి యువకులు భారీగా పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు మెరుగైన వైద్యానికి భరోసా

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి,ఆగస్టు 26,నవభూమిన్యూస్:-**పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ కోరినే వెంటనే వైద్య సహాయం కోసం సిఎం ఆర్ ఎఫ్ చెక్కు కీంద ఆర్థిక సహాయం అందిస్తున్నారు అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన 14 మంది లబ్ధిదారులకు హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిఎం ఆర్ ఎఫ్ చెక్కు లను బాధితులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల చెందిన నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యూరియా కొరత రెండు రోజుల్లో పరిష్కారం



**కల్వకుర్తి,ఆగస్టు 26,నవభూమిన్యూస్:-**ఉమ్మడి పాలమూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుఅధ్యక్షతనయూరియా సరఫరా మీద నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడెక్కడయూరియా సమస్య ఉంది, అది ఎందుకు వస్తుంది, ఇంకా ఎంతయూరియాఅయితే సరిపోతుంది అనే అంశాలను మంత్రి,అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం జిల్లాలో ముఖ్యమైనది అయినందున ఇక్కడకు వచ్చే రైతుల సంఖ్య ఎక్కువ అలాగే వ్యవసాయం చేసే రైతులు కూడా ఎక్కువే ఈసారి వర్షాలు ఎక్కువ ఉండటం వల్ల సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పెరిగింది అని. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పత్తి,మొక్కజొన్న,కందులు, మినుములు, అధిక మొత్తంలో వరి వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. అందువల్ల యూరియా అవసరం చాలా ఉన్నది కావున అధిక మొత్తంలో కేటాయించాలని కోరడం జరిగింది. ఇందుకుగాను మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి సంభందిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ రెండు రోజుల్లో అధిక మొత్తంలో యూరియా సరఫరా జరుగుతుందని,ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడవద్దని అనవసరంగా ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలో పడకండి అని మంత్రి అనడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు,కలెక్టర్ లు, ఎస్పీలు,వ్యవసాయ శాఖ అధికారులు,పోలీస్,సహకార సంఘాల అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

## మార్నింగ్ వాక్‌లో భాగంగా పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్







**కల్వకుర్తి,అరెస్టు 26,నవభూమిన్యూస్::-**మునిసిపల్ కమీషనర్ మార్నింగ్ సానిటేషన్ లో భాగంగా కల్వకుర్తి లో వివిధ వార్డు లలో పర్యటించి సానిటేషన్ పనులను పర్యవేక్షించారు. అనంతరం సిబ్బంది కి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాల సమయం కాబట్టి వార్డ్ లలో వెలువడే చెత్త ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ దోమల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,ఎప్పటికప్పుడు ప్రజలకుఅందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశించారు. అలాగే వనమొహోస్తావం లో భాగంగా గచ్చిబావి రోడ్డు లో నాటుతున్న మీడియన్ ప్లాంటేషన్ మొక్కలను ను మరియు పార్క్ లను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు జవాన్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలి





**కాటారం,ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో మంగళవారం రోజున కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు,కాటారం సీఐ నాగార్జున రావు లు సందర్శించి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ నిర్వహణ, పాఠశాల సిబ్బందికి సంబంధించిన పలు రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదులు, వంట శాల,డైనింగ్ హాల్,హాస్టల్ చుట్టూ ప్రక్కల పరిసరాల పరిశుభ్రత పట్ల కలియ తిరుగుతూ పరిశీలించాడు. హాస్టల్ నిర్వహణలో ఇంకా మెరుగుదల కోసం పాఠశాల ప్రిన్సిపల్ కు,సిబ్బంది కి కొన్ని సూచనలు సలహాలు సూచించారు. తరగతులు బాగా జరుగుతున్నాయా,భోజనం బాగుంటుందా,మినరల్ వాటర్ ఇస్తున్నారా, ఉపాధ్యాయులు ప్రతిరోజూ హాజరవుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది,ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. వంటశాలలో తనిఖీలు నిర్వహించి వండిన వంటలను తనకీలు నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత,హ్యాండ్ వాష్ చేసే విధానాన్ని పిల్లలకు తెలియజేసారు. వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేసి నాణ్యమైన ఆహారం,వేడిగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థుల కు పెట్టాలని సిబ్బందికి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు,కాటారం సిఐ నాగార్జున రావు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జోరువాన సైతం లెక్కచేయకుండా బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి**



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 26** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు, బొమ్మెర, మల్లంపల్లి గ్రామాలలో బాధిత కుటుంబాలను, నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణక్ మూర్తి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి,రాష్ట్ర సేవా దల్ గుగ్గిళ్ల ఆదినారాయణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్య కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెలే

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 26** జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన, హమాలీ చిట్టబోయిన వీరయ్య మూడు రోజుల క్రితం మరణించగా,విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మృతుని ఇంటికి వెళ్ళి,చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి,బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్,జిల్లా విజయ డైరీ చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న,ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య,ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రాజుల రమేశ్,తోటకూరి పాండుకృష్ణ,బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవి,రామచంద్రూ నాయక్,మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేశ్,మండల,గ్రామ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం



**రామగిరి, ఆగస్టు 26 (నవభూమి న్యూస్):** పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ను సన్మానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఈరోజు చాలా ప్రత్యేకమైన సందర్భం అలాగే మహిళ అంటే కేవలం ఒక గృహిణి కాదు ఒక తల్లి, ఒక సోదరి, ఒక ఉపాధ్యాయురాలు, డాక్టర్,ఒక నాయకురాలుగా ,వివిధ హోదాలలో సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనది. కానీ చరిత్రలో చాలాకాలం పాటు మహిళలు వివక్షను ఎదుర్కొన్నారు. వారికి విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో పాల్గొనే అవకాశాలు తక్కువగా ఉండేవి. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయి. అందువల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారు %-% శాస్త్రం, క్రీడలు, రాజకీయాలు, సాహిత్యం%ా% ప్రతి చోట మహిళల ప్రతిభ వెలుగొందుతోంది కానీ ఇంకా సమాజంలో అసమానత్వం పూర్తిగా తొలగిపోలేదు ప్రతి ఒక్కరు మహిళలకు గౌరవం ఇవ్వాలి, సమాన అవకాశాలు కల్పించాలి. కుటుంబంలోనైనా, కార్యాలయంలోనైనా మహిళలకు సమానత్వం అనేది ఒక హక్కు, ఒక బాధ్యతగా భావించినప్పుడే సమాజం ముందుకు వెళుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి, ఎల్ సి ఎఫ్ కో ఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, క్లబ్ డైరెక్టర్ లు గంట వెంకటరమణ రెడ్డి, కాటం సత్యం, క్లబ్ సభ్యులు ఆసం తిరుపతి, రాజయ్య, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలని తహసిల్దార్‌కు వినతి పత్రం



**వీపనగండ్ల ఆగస్టు 26 నవభూమి:** ప్రతి డీలర్‌కు రూ.10 లక్షల బీమా ఇవ్వాలి అని డిమాండ్ చేసిన డీలర్లు వీపనగండ్ల మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో డీలర్ల సంఘ అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్ మంగళవారం తహసిల్దార్ వరలక్ష్మికి డీలర్ల సమస్య పరిష్కరించాలని వినతిపత్రం డీలర్లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షుడు బసవరాజు గౌడ్ మాట్లాడుతూ,,,ఐదు నెలలుగా కమిషన్ డబ్బులు రాకపోవడంతో రేషన్ డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డీలర్లకు నెలకు కనీసం 30 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని,రేషన్ దుకాణాలలో బియ్యం దించే హమాలీల ఖర్చులను ప్రభుత్వం భరించాలని, అలాగే ప్రతి డీలర్‌కు రూ.10 లక్షల బీమా వర్తింపజేయాలని అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు సుధాకర్ రెడ్డి, దశరథం గౌడ్, వెంకటయ్య గౌడ్, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, ఒరే రాజేష్, యుగంధర్, నారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజించండి: జియంలు

**రామగిరి, ఆగస్టు 26 (నవభూమి న్యూస్):** మట్టి వినాయక విగ్రహాలను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, పరిసర గ్రామాల ప్రజల కోసం కూడా ఎన్నో సామాజిక, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దానిలో భాగంగానే గత కొద్ది సంవత్సరాలుగా ఉద్యోగులకు, పరిసర గ్రామాల ప్రజలకు వినాయక చవితి పండగను పురస్కరించుకుని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. సింగరేణి సంస్థ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం ప్రాంతీయ కార్యాలయం వారి సహకారంతో మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందరూ కూడా మట్టితో తయారైన వినాయక విగ్రహాలనే పూజిస్తూ భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రులను ఘనంగా జరుపుకోవాలన్నారు. అందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బుధవారం ఉదయం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ఆవరణలో సెంటినరీ కాలనీ వాసులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి , అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటుజియం లు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, పర్యావరణ అధికారి కిషన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నవభూమి

www.navabhoomi.in

8 హైదరాబాద్ బుధవారం 27 ఆగస్టు 2025


## మాట తప్పిన టెక్స్టైల్ పార్క్ యజమానులు



**సిరిసిల్ల ఆగస్టు 26 నవభూమి బ్యూరో:** తమ కూలి పెంచాలని టెక్స్టైల్ పార్క్ కార్మికులు చేస్తున్న సమ్మె 8 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా టెక్స్టైల్ పార్క్ గేట్ ముందు డిమాండ్లతో కూడిన ప్లకార్డులతో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా సిరిసిల్ల పర్యటనకు వస్తున్న చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు వెంటనే టెక్స్టైల్ పార్క్ కార్మికుల కూలి పెంచి సమ్మె డిమాండ్లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొని సమ్మెను విరమింపజేయాలని అన్నారు.టెక్స్టైల్ పార్కు యజమానులు ఈరోజు కార్మికులతో చర్చలు జరిపి కూలి పెంచుతామని అధికారుల సమక్షంలో ఇచ్చిన మాట తప్పారన్నారు.ప్రస్తుతం టెక్స్టైల్ పార్క్ లో ఉత్పత్తి అవుతున్న ప్రభుత్వ ఆర్డర్ సోషల్ వెల్ఫేర్ వస్త్రానికి ఒక మీటర్ కు దాదాపుగా 20 రూపాయల లాభం తీసుకుంటున్నప్పటికీ కార్మికుల కూలీ పెంచేందుకు ముందుకు రాకపోవడం కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేయడమే అన్నారు.అనంతరం సిరిసిల్లలో మీటింగ్ వద్ద చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ గారిని కలిసి వినతిపత్రం అందించి టెక్స్టైల్ పార్కులో కార్మికుల కూలి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ పార్కు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ , జెల్ల సదానందం , కిషన్ , శ్రీకాంత్ , సంపత్ , శ్రీనివాస్ , వెంకటేష్ , రంగయ్య , మహేష్ , ఆంజనేయులు , భాస్కర్ , సత్యనారాయణ , రమేష్ , అంబదాస్ , రాజేష్ , శంకర్ , వేణు , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

◆ త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ ◆ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు



**సిరిసిల్ల ఆగస్టు 26 నవభూమి బ్యూరో:** దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సొసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు.ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు.సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూలి ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు.వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు.చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు.కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,లి బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు.వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూలి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి సహకారంతో అధికంగా కల్వరాల గ్రామానికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

**జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ**



**వీపనగండ్ల ఆగస్టు 27 నవభూమి:** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ యాదవ్ తండ్రి కి సీఎంర్ఫ్ చెక్ ,51,500/ చెక్కును మంజూరు చేయించిన, జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ,కల్వరాల గ్రామానికి చెందిన లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ 51,500/ రూపాయల సీఎంర్ఫ్ చెక్కును మంజూరు చేయించారు.సీఎంర్ఫ్ చెక్కు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి చెక్కు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలు మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత దయాకర్ , కొల్లాపూర్ తాలూకా సోషల్ మీడియా కోఆర్డినేటర్ భరత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే సావిత్రి బాయి పూలే విగ్రహాలు ఆవిష్కరణ

**ప్రభుత్వ విప్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరు**



**సిరిసిల్ల ఆగస్టు 26 నవభూమి బ్యూరో:** ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు అది శ్రీనివాస్ మాట్లాడుతూ వెట్టిచాకిరి తొలగించాలని ఈ సమాజంలోని పేద బిడ్డలు ముందుకు పోవాలని అన్ని అసమానతలు అయిన ఒక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించడం జరిగిందని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అనేక అవమానాలను భరించిందని ఈ విగ్రహాల స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు రాహుల్ గాంధీ 42 శాతం బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ ఘనత రాహుల్ గాంధీ ది అని అన్నారు జ్యోతిరావు బాపు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ అందరివారీగా గౌరవిస్తూ పేదరిక పక్షాన నిలబడి ముందుకు పోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ బాధితులకు ఆదుకునే కార్యక్రమం కూడా చేస్తుందని గతంలో ఇందిరమ్మ రాజ్యం ఉన్నప్పుడు లిగరీబి హటావో అనే నినాదంలి ఏ విధంగా పని చేసిందో ఆ విధంగా నేడు కాంగ్రెస్ పాలనలో లిగరిబి హటావోలి కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ చేర్మెన్ నాగుల సత్యనారాయణ, గడ్డం నర్సయ్య, ఏ ఎం సి చేర్మెన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, చొక్కాల రాము, కత్తెర దేవదాస్,సీనియర్ పాత్రికేయులు కరుణాల భద్రాచలం, గడ్డం కిరణ్, అకునూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో టిఎల్ఎం మేళా - పాఠశాలల్లో బోధన పద్ధతుల ప్రదర్శన

**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 25, నవభూమి ప్రతినిధి:** ఇనుగుర్తి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో సోమవారం టి.ఎల్.ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళా ఘనంగా నిర్వహించబడింది. ఈ మేళాలో మండలానికి చెందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన లో ఖర్చుతో, కొత్త ఆవిష్కరణలతో తయారైన బోధనా సాధనాలను ప్రదర్శించారు.ఇనుగుర్తి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తరగతి గదిలో బోధనను మరింత సులభంగా, ఆహ్లాదకరంగా చేయాలనే ఉద్దేశంతో ం చార్టులు, గృహోపకరణాలు, మోడళ్ల వంటి సాధనాల ద్వారా పాఠ్యాంశాల బోధనకు ఉపకరించే విధంగా వివిధ రూపాల్లో టి.ఎల్.ఎంలు ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమానికి మండల విద్యాధికారి జె. రూపారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఎం.పి.పి ఎస్ ఇనుగుర్తి పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్ హెడ్మాస్టర్ బీ. వీరన్న నాయక్, జడ్జెస్ అమ్మ యాకయ్య, ప్రవీణ్ కుమార్, ఇతర ఉపాధ్యాయులు బి. రాములు, సూరం భాస్కర్, రమేష్, వెంకటేశ్వర్ చారి, సారంగపాణి, రేవతి, చైతన్య, రోజా, స్వాతి, రాజు, సులోచన, ఎస్. వీరన్న, సాయి సాగర్, రాజు, సి.ఆర్.పీ నాగవాణి, రవి తదితరులు పాల్గొన్నారు.ఈ టి.ఎల్.ఎం మేళా ద్వారా ఉపాధ్యాయుల్లో బోధనా పద్ధతులపై అవగాహన పెరిగి, విద్యార్థుల బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.



# బినామీ పేర్లతో ప్రభుత్వ సంపదకు గండి



**మహాముత్తారం ఆగస్టు26 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన కొప్పుల చంద్రక్క తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ చేతిలో 1,48,000 రూపాయలు మోసపోయానని ఆవేదన వ్యక్తం చేసింది. చంద్రక్క ఖాతాకు సెప్టెంబర్ 2023 వ సంవత్సరంలో లోన్ సాంక్షన్ అయింది. డబ్బులు జమైన విషయం చంద్రక్కకు తెలియదు. తనకు తెలియకుండా డిసెంబర్ 30, 2023 వ సంవత్సరంలో బ్యాంకు మేనేజర్ తన దగ్గర వ్యక్తి అయిన మధ్యవర్తికి ఒక లక్ష 48 వేల రూపాయలు ట్రాన్స్ఫర్ చేశాడు. జులై 22, 2025 తేదీన చంద్రక్క రైతుబంధు డబ్బుల కోసం బ్యాంకుకు వెళ్లగా తన ఖాతాలో 1 లక్ష 48 వేల రూపాయలు జమ అయ్యాయని మళ్లీ అవి బ్యాంకు మేనేజర్ వేరే వ్యక్తికి ట్రాన్స్ఫర్ చేశాడని తెలిసింది. అయ్యో నాకేం తెలియదని చంద్రక్క లబోదిబోమని మొత్తుకుంది. చంద్రక్క అకౌంట్లో డబ్బులు జమ అయినా కారణంగా ఆమె రెన్యువల్ చేసి వడ్డీ కట్టాలని జులై 23, 2025న బ్యాంకు మేనేజర్ చంద్ర అక్కను ఆశ్రయించారు. బ్యాంకు మేనేజర్ ఆమెపై వడ్డీ కట్టాలని ఒత్తిడి చేయగా నాకు అందులో ఒక రూపాయి కూడా తెలియదని ఆమె మేనేజర్ తో వాదించింది. అనంతరం బ్యాంకు మేనేజరే ఆ డబ్బులకు ఆగస్టు 2025లో వడ్డీ కట్టుకున్నాడని తెలిపింది. ఈ మధ్య బ్యాంకు మేనేజర్ ట్రాన్స్ఫర్ అవుతున్నాడు అన్న విషయం తెలుసుకున్న చంద్రక్క విలేకరులను ఆశ్రయించింది. తనకు తెలియకుండా మధ్యవర్తుల ద్వారా బ్యాంకు మేనేజర్ తనను మోసం చేసిన విషయాన్ని క్లుప్తంగా వివరించింది. ఇలాంటి ఎంతోమంది అమాయకుల ఖాతాల్లోకి డబ్బులు కొట్టి మళ్లీ బ్యాంక్ అధికారులే తీసుకుంటున్నారని మండలంలో ప్రస్తుతం చర్చనీయాంశమైంది. బ్యాంకు మేనేజర్ అమాయకంగా నటించి జనాలను మోసం చేస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దొంగతనాన బినామీ పేర్లతో వేల కోట్ల ప్రభుత్వ సొమ్ముకు గండి కొడుతున్న సదరు బ్యాంకు మేనేజర్ పై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ సంపాదన కాపాడాలని బాధితులు, మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, రామటెంకి సమ్మయ్య, దొబ్బలపాడు వార్డ్ మెంబర్ బి. రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన



**కాటారం,ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో మంగళవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక ఆద్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.విద్యార్థుల కు రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.హ్యాండ్ వాష్ చేసే విధానాన్ని పిల్లలకు ప్రత్యక్షంగా నేర్పించారు.పరిశుభ్రమైన త్రాగు నీటిని తాగాలని,వండిన ఆహార పదార్థాల పై ఎప్పటికీ మూతలు పెట్టి ఉంచాలని,వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని,చుట్టూ ప్రక్కల పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదులు,వాష్ రూం లు ఎప్పుడూ శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,జ్వరం అని తెలియగానే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడలలో కూడా రాణించాలని,క్రీడల వల్ల ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు.ప్రతి రోజూ ఉదయం విద్యార్థులు యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,మహిళా హెల్త్ అసిస్టెంట్ జె.శ్యామల,హాస్టల్ స్టాఫ్ నర్స్ అభినయ,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**భూ భారతి సదస్సులో దరఖాస్తు చేసుకున్న**

# రైతులకు పట్టా పాసు బుక్కులివ్వాలి



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 26:** జనగామ జిల్లాలో భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి.సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే నిర్వహించి, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలి.ప్రభుత్వం ఆగస్టు 15 వరకు భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయకపోవడం సిగ్గు చర్య అని.తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య విమర్శించారు.పాలకుర్తి మండల కేంద్రంలో మంగళ వారం జరిగిన రైతు సంఘం మండల సమావేశంలో సంఘం అధ్యక్షులు బచ్చు శ్రీలత అధ్యక్షత వహించగా,రాపర్తి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 25, 26 తేదీల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో భూ భారతి సదస్సులలో సుమారు 21,018 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని కానీ జిల్లాలో కేవలం 653 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం చేశారని అన్నారు. పాలకుర్తి మండలంలో 3429 మంది దరఖాస్తు చేసు కోగా కేవలం 37 మాత్రమే భూ పరిష్కారం చేసినారని తెలిపారు. మిగిలిన రైతుల సమస్యలు పట్టించుకోకుండా వదిలేశారని ఉన్నారని అన్నారు.సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని, కాస్త లో ఉన్న రైతుల భూములను భూ భారతి లో ఖాస్తూ కాలం చేర్చాలని, ఇది లేకపోవడం వలన రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని విచారం వ్యక్తం చేశారు.భూ సమస్యలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిమాండ్స్:సాగులో ఉన్న భూములన్నిటికి తక్షణమే ఫీల్డ్ సర్వే పూర్తి చేసి పాస్ పుస్తకాలు జారీ చేయాలి. ఇప్పటికే ధరణి, భూ భారతి లలో దరఖాస్తు చేసుకున్న 21,018 మంది రైతులకు వెంటనే ప్రాసెస్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలి. రైతుల సమస్యలపై పట్టింపులేని ధోరణి మానుకుని, రైతుల ఇబ్బందులను తక్షణం పరిష్కరించాలి.తహసిల్దార్ కార్యాలయం దళారి వ్యవస్థను అరికట్టాలి. ఇప్పటికైనా రైతుల సమస్య పరిష్కరించకపోతే, రైతులతో ఉద్యమాల ద్వారా కలెక్టర్, ప్రజా భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇంద్రారెడ్డి, నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వినాయకచవితి పండుగ శుభాకాంక్షలు

**మట్టి వినాయడిని పూజించి పర్యావరణాన్ని కాపాడండి**

**వరంగల్ ఎంపి,డా.కడియం.కావ్య**



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(26)** వినాయక చవితి పర్వదినం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య శు భాకాంక్షలు తెలిపారు. ఈవినాయక చవితి ఆదిగా సంక్షేమాలకు అన్ని విఘ్నాలూ తొలగి మనం అభివృద్ధి పథంలో ముందంజ వేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు ఆకాంక్షించారు. నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనిప్రార్థించారు.అలాగే వినాయక మండపాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటువిషయంలో భద్రతా చర్యలు పాటించాలని తెలిపారులిమట్టి వినాయకులనే పూజిద్దాం మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని ఎంపీ డా.కడియం కావ్య ప్రజలను కోరారు. మట్టి గణపతే మహా గణపతి అని,ఎంత భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజించామన్నది ముఖ్యం తప్ప ఎంత రంగు రంగుల ఎంత పెద్ద వినాయకుడిని పెట్టుకున్నా మన్నది ముఖ్యం కాదన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో చేసిన విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేస్తే చెరువులోని జీవరాశులకు నష్టం వాటిల్లు తుందన్నారు.మట్టితో చేసిన వినాయకుడిని పూజిస్తే ముక్తితో పర్యావరణానికి శక్తి లభిస్తుందన్నారు. మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరి రక్షకులుగా మారాలన్నారు.

# కాటారంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు



**కాటారం,ఆగస్టు 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణంలో యూరియా కోసం రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు బారులు తీరారు. అయినప్పటికీ చాలా మందికి యూరియా అందక చేసేదేమీ లేక,వెనుదిరిగి వెళ్లిపోయారు.వర్షాకాలం వ్యవసాయ పనులు ఉన్నప్పటికి పనులు ప్రక్కన పెట్టి యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారు.వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది మాత్రం ఇష్టం వచ్చిన రీతిలో యూరియా విక్రయిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం వచ్చిన వారిని లైన్ లో ఉడుమని స్నేహితులకు,బంధువులకు,అధికార పార్టీ నాయకులకు మాత్రమే ఐదు,ఆరు బస్తాలు ఇస్తూ అసలైన రైతులకు మాత్రం ఒకటి,రెండు బస్తాలు మాత్రమే ఇస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ ఫెర్టిలైజర్ దుకాణాలలో యూరియా ఉన్నప్పటికీ రైతులకు ఇవ్వకుండా బ్లాక్ చేస్తున్నారని,ఒకవేళ ఇచ్చిన అధిక ధరలకు అమ్ముతూ,ఒక యూరియా బస్తా ఖరీదు చేస్తే దానితో ఇంకా కొన్ని సరుకులు అంట కడు తున్నారని దీనితో రైతులు పై అధిక భారం పడు తుందని,ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా ప్రైవేట్ దుకాణాల ద్వారా ప్రభుత్వ ధరలకు అమ్మే విధంగా చర్యలు తీసు కోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.కాటారం మండల వ్యాప్తంగా యూరియా ను బ్లాక్ చేస్తున్న వారిపై,అధిక ధర లకు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని కోరారు.ఇప్పటికైనా ఈ ప్రాంత మంత్రి శ్రీధర్ బాబు స్పందించి కాటారం మండల రైతులకు సరిపడా యూరియా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు,రాజకీయ నాయకులు డిమాండ్ చేశారు.